నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
21 ఆగస్టు 2024
పేజీలు 8

**అల్కారజ్**

టెన్నిస్ ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టోర్నీని స్పెయిన్ క్రీడాకారుడు కార్లోస్ అల్కరాజ్ గెలుచుకున్నాడు. పారిస్‌లో జూన్ 9న జరిగిన ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)పై విజయం సాధించాడు. దీంతో పిన్న వయసు (21 ఏండ్లు)లో మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన తొలి ప్లేయర్‌గా అల్కారజ్ నిలిచాడు. అతడు ఆడిన మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనళ్లలో విజేతగా నిలిచాడు. విజేతకు రూ.21.65 కోట్లు, రన్నరప్‌నకు రూ.10.82 కోట్లు ప్రైజ్‌మనీ అందజేశారు.

# ‘తెలంగాణలో ఏమి జరుగుతుందో’ అనే పుస్తకాన్ని ఎవరు ఆవిష్కరించారు?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఏర్పాటు

### గతవారం తరువాయి..

**35. మల్లేపల్లి రాజాం ట్రస్ట్ ఎక్కడి నుంచి స్మారక ఉపన్యాసాలు నిర్వహిస్తుంది?**
1) జనగామ 2) మంథని
3) వాంకిడి 4) పాల్వంచ

**36. సరికానిది?**
ఎ. తెలంగాణ పదం అసెంబ్లీలో ప్రస్తావించకూడదన్న స్పీకర్- నాదెండ్ల
బి. దాస్యం వినయ్ భాస్కర్ ప్రస్తావించగా స్పీకర్ తెలంగాణను వెనుకబడిన ప్రాంతం అని సూచించారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి సత్యం

**37. 1997, ఫిబ్రవరిలో విద్యా రంగంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన శాసన సభ్యుడు?**
1) నారాయణ రెడ్డి 2) జీవన్ రెడ్డి
3) ఈటల 4) కేసీఆర్

**38. కింది వాటిలో సరైనది?**
ఎ. 1997, జనవరి 19న ఓయూ ఫోరం ఫర్ తెలంగాణ సదస్సు అశోక టాకీస్‌లో నిర్వహించారు
బి. 1997, జనవరి 19న అశోక టాకీస్ సదస్సు గులాం రసూల్ స్మారకార్థం పాశం యాదగిరి ఏర్పాటు చేశారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి తప్పు

**39. కింది వాటిలో సరైనది?**
ఎ. అశోక టాకీస్ సదస్సు తెలంగాణ సంస్కృతి వివక్షపై చర్చ
బి. అశోక టాకీస్ సదస్సు కరపత్రం- సొంత గడ్డపైన పరాయి బిడ్డలుగా బతుకుతున్న సోదరుల ఆత్మగౌరవ సభ
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి తప్పు

**40. తెలంగాణలో ఏమి జరుగుతుందో అనే పుస్తకం ఎవరు ఆవిష్కరించారు?**
1) జయశంకర్ 2) ఇన్నయ్య
3) గద్దర్ 4) పాశం యాదగిరి

**41. అమ్మా తెలంగాణమా పాట ఎవరికి సంబంధించింది?**
1) గద్దర్ 2) గోరటి
3) అందెశ్రీ 4) నందిని

**42. కింది వాటిలో సరైనది?**
ఎ. 1997, మార్చి 8-9న భువనగిరి సభ జరిగింది
బి. తెలంగాణ హక్కుల పోరాట సభ- దగాపడ్డ తెలంగాణ పేరుతో నిర్వహణ
సి. సాగు, తాగు నీటిలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి గాదె ఇన్నయ్య తీర్మానం చేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి తప్పు

**43. కింది వాటిలో సరికానిది?**
ఎ. భువనగిరి సభ మొదటి రోజు సమావేశానికి ప్రొ. విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు
బి. ప్రొ. విశ్వేశ్వరరావు పొలిటికల్ సైన్స్‌లో ప్రొఫెసర్
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి తప్పు

**44. భువనగిరి సమావేశానికి సంబంధించి తప్పుగా ఇచ్చింది ఏది?**
1) గద్దర్, తన బృందం ఆట-పాటలతో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరించారు
2) సభను కాళోజీ ప్రారంభించారు
3) గాదె ఇన్నయ్య ప్రవేశ పెట్టిన తీర్మానాలు ఆమోదం
4) ప్రైవేటీకరణను ఆపివేయాలని తీర్మానం చేయలేదు

**45. గద్దర్‌పై కాల్పులు ఏ రోజున జరిగాయి?**
1) 1997, ఏప్రిల్ 6
2) 1997, ఏప్రిల్ 16
3) 1997, ఏప్రిల్ 26
4) 1997, మార్చి 6

**46. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం - తెలంగాణ అభివృద్ధి - మా కార్యక్రమం పేరుతో ఉద్యమ కార్యాచారణ ప్రకటించిన సంస్థ?**
1) పీపుల్స్ వార్
2) తెలంగాణ మహాసభ
3) బీజేపీ 4) కాంగ్రెస్

**47. తెలంగాణ ప్రగతి వేదిక కన్వీనర్?**
1) మేచిరెడ్డి కిషన్
2) దాశరథి రంగాచార్య
3) సుంకిరెడ్డి నారాయణ రెడ్డి
4) రాపోలు ఆనంద భాస్కర్

**48. తెలంగాణ మహాసభ సమావేశం ఎక్కడ జరిగింది?**
1) భువనగిరి 2) వరంగల్
3) సూర్యాపేట 4) హైదరాబాద్

**49. మహాసభ సమావేశానికి సంబంధించి సరికానిది?**
1) ధోఖాతిన్న తెలంగాణ సదస్సు పేరుతో నిర్వహించారు
2) 1997, ఆగస్టు 11న జరిగింది
3) చెరుకు సుధాకర్ అధ్యక్షుడు
4) ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షగా సమావేశం జరిగింది

**50. కింది వాటిలో సరైనది?**
ఎ. తెలంగాణ మహాసభకు చెరుకు సుధాకర్ అధ్యక్షత వహించారు
బి. తెలంగాణ మహాసభ పత్రికకు వీ ప్రకాశ్ సంపాదకులు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి తప్పు

**51. కింది వాటిలో సరైనది?**
ఎ. 1997లో తెలంగాణ ఉద్యమ కమిటీ ఇంద్రారెడ్డి చైర్మన్‌గా ఏర్పాటు
బి. జయశంకర్, కేశవరావు జాదవ్ ముఖ్యులు
1) ఎ 2) బి
3) ఎ, బి సరికావు 4) ఎ, బి

**52. జై తెలంగాణ పార్టీని ఎవరు స్థాపించారు?**
1) ఇంద్రారెడ్డి 2) నాగం జనార్దన్
3) సబితా ఇంద్రారెడ్డి 4) ఇన్నయ్య

**53. జై తెలంగాణ పార్టీ సన్నాహక సమావేశం ఎక్కడ నిర్వహించారు?**
1) శామీర్‌పేట 2) శంషాబాద్
3) చంపాపేట 4) చాంద్రాయణగుట్ట

**54. జై తెలంగాణ పార్టీ సన్నాహక సమావేశం ముఖ్య అతిథి?**
1) జార్జ్ ఫెర్నాండెజ్
2) శిబూసోరెన్
3) జయశంకర్ 4) వైఎస్సార్

**55. తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఎవరు స్థాపించారు?**
1) నాగారం అంజయ్య
2) మంద కృష్ణ మాదిగ
3) అద్దంకి దయాకర్
4) కంచె ఐలయ్య

**56. కింది వాటిలో సరికానిది?**
1) సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్- మల్లేపల్లి లక్ష్మయ్య
2) 1996, నవంబర్ 1 తెలంగాణ సదస్సు- భూపతి కృష్ణమూర్తి
3) టీఎల్ఎస్‌వో కృషి వల్ల ఎంఏ తెలుగులో ఆళ్వార్ స్వామి గంగు నవలను సిలబస్‌లో చేర్చారు
4) సమైక్య రాష్ట్రంలో ఆంధ్రులు తెలంగాణ ప్రజలను ద్వితీయ శ్రేణి ప్రజల వలే చూస్తున్నారని తెలంగాణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు



**57. 1997లో ప్రాంతీయ అసమానతలు, అభివృద్ధి ప్రత్యామ్నాయాలు పేరుతో నిర్వహించిన సదస్సుకు ఎవరు కన్వీనర్లు?**
1) ప్రొ. విశ్వేశ్వరరావు
2) ప్రొ. సింహాద్రి 3) 1, 2
4) ఎవరూ కాదు

**58. ప్రాంతీయ అసమానతలు, అభివృద్ధి ప్రత్యామ్నాయాలు పేరుతో సదస్సును ఎవరు ప్రారంభించారు?**
1) జార్జ్ ఫెర్నాండెజ్
2) శిబూసోరెన్
3) జయశంకర్ 4) హనుమంతరావు

**59. ప్రాంతీయ అసమానతలు, అభివృద్ధి ప్రత్యామ్నాయాల పేరుతో సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
1) కేయూ 2) ఓయూ
3) నల్లగొండ 4) ఢిల్లీ

**60. తెలంగాణ ఐక్యవేదిక ఎన్ని ప్రజా సంఘాల కూటమిగా ఏర్పడింది?**
1) 18 2) 28 3) 38 4) 24

**61. కింది వాటిలో సరైనది?**
ఎ. తెలంగాణ ఐక్యవేదిక ప్రధాన ఉద్దేశం- సమష్టి నాయకత్వం ప్రాధాన్యంలో తెలంగాణ రాష్ట్రమే తెలంగాణ సమస్యలకు పరిష్కారం
బి. ఐక్యవేదిక ఉద్యమ కార్యాచరణ కోసం రెండు కమిటీలను ఏర్పాటు చేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరికావు

**62. ఐక్యవేదిక ప్రధాన కార్యాలయం?**
1) జలదృశ్యం 2) గోల్డెన్ థ్రెషోల్డ్
3) జనదృశ్యం 4) తెలంగాణ భవన్

**63. కింది వాటిలో సరికానిది?**
ఎ. తెలంగాణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ పత్రికను ట్యాంక్‌బండ్‌పై కాళోజీ ఆవిష్కరించారు
బి. ప్రకాశ్, సామ జగన్ రెడ్డి సంపాదకులు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరైనవి

**64. వరంగల్ డిక్లరేషన్ సదస్సు ఎప్పుడు జరిగింది?**
1) 1997, డిసెంబర్ 28, 29
2) 1997, డిసెంబర్ 18, 19
3) 1997, డిసెంబర్ 14, 15
4) 1997, డిసెంబర్ 8, 9

**65. కింది వాటిని పరిశీలించండి?**
ఎ. వరంగల్ డిక్లరేషన్ ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షను తెలియజేసింది
బి. అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక ఆధ్వర్యంలో నిర్వహణ
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఎ, బి తప్పు

**66. వరంగల్ డిక్లరేషన్ సదస్సు ఎవరి అధ్యక్షతన జరిగింది?**
1) ప్రొ. సాయిబాబా 2) కాళోజీ
3) వరవరరావు 4) గద్దర్

**67. వరంగల్ డిక్లరేషన్ సదస్సు ఎన్ని డిమాండ్లను ఆమోదించింది?**
1) 35 2) 50 3) 40 4) 34

**68. తెలంగాణ జనసభ సదస్సు ఎక్కడ జరిగింది?**
1) అమీర్‌పేట 2) అంబర్‌పేట
3) హఫీజ్‌పేట 4) చంపాపేట

**69. జనసభ సదస్సు ముఖ్య అతిథి/అతిథులు?**
1) యాసిన్ మాలిక్ 2) ఖగేన్
3) 1, 2 4) ఎంటీ ఖాన్

**70. కింది వాటిని పరిశీలించండి?**
ఎ. జనసభ సదస్సులో కాళోజీ క్విట్ తెలంగాణ పిలుపునిచ్చారు
బి. ఈ సదస్సులో కాళోజీ జన తెలంగాణ పత్రిక ఆవిష్కరించారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, బి తప్పు
3) ఎ సరైనది, బి తప్పు
4) ఎ తప్పు, బి సరైనది

**71. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చావో బతుకో తేల్చుకోవాలని ప్రకటించిన వారు?**
1) కాళోజీ 2) కొండా లక్ష్మణ్
3) కొండా వెంకట రంగారెడ్డి
4) ఎవరూ కాదు

**72. ఒక్క ఓటు - రెండు రాష్ట్రాలు అని ప్రకటించిన పార్టీ?**
1) కాంగ్రెస్ 2) బీజేపీ
3) బీఎస్పీ 4) టీడీపీ

**73. కింది వాటిలో సరికానిది?**
ఎ. 1998లో తెలంగాణ స్టూడెంట్ ఫ్రంట్- కాశీం స్థాపించారు
బి. తెలంగాణ కళా సమితి- జహంగీర్ కన్వీనర్ కాదు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరైనవి

**74. తెలంగాణ జనసంఘటన్ సంస్థను ఎవరు స్థాపించారు?**
1) కే నరేష్ 2) బాల్క సుమన్
3) చల్లా శంకర్ 4) కాశీం

**75. 2000 సంవత్సరంలో కేంద్రం ఏర్పాటు చేయని రాష్ట్రం?**
1) ఛత్తీస్‌గఢ్ 2) జార్ఖండ్
3) ఉత్తరాఖండ్ 4) గుజరాత్

**76. సరికాని వాక్యాలు ఏవి?**
ఎ. ఆర్ విద్యాసాగర్ నీళ్లు-నిజాలు పేరుతో వార్తాపత్రికలో వ్యాసాలు రాశారు
బి. ఈ వ్యాసాలన్నింటినీ జలవిజ్ఞానం పేరుతో పుస్తకంగా ప్రచురించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరైనవి

**77. కింది వాటిని పరిశీలించండి?**
ఎ. 1996, ఆగస్టు 15న ప్రధాని హోదాలో దేవెగౌడ తెలంగాణ ఏర్పాటు చేస్తామని ప్రకటించలేదు
బి. 1998, జూన్ 2న పార్లమెంటులో హోం మంత్రి అద్వానీ తెలంగాణ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, బి తప్పు
3) ఎ తప్పు, బి సరైనది
4) ఎ సరైనది, బి తప్పు

**78. 2000 సంవత్సరంలో తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలు ఎంతమంది సోనియాకు తెలంగాణ ఏర్పాటు చేయమని లేఖ రాశారు?**
1) 40 2) 41 3) 42 4) 43

**79. తెలంగాణ సాధన సమితిని ఎవరు స్థాపించారు?**
1) ఆలె నరేంద్ర 2) పండిట్ నరేంద్ర
3) విజయశాంతి 4) దేవేందర్‌గౌడ్

**80. తెలంగాణ సాధన సమితి ఏ పార్టీలో విలీనమయ్యింది?**
1) టీఆర్ఎస్ 2) బీజేపీ
3) కాంగ్రెస్ 4) డీఎంకే

**81. 2000 సంవత్సరంలో సోనియా గాంధీ చిన్న రాష్ట్రాల ఏర్పాటుపై నియమించిన త్రిసభ్య కమిటీతో సంబంధం లేని వారు?**
1) ఆజాద్ 2) ప్రణబ్
3) చిదంబరం 4) మన్మోహన్ సింగ్

**82. తెలంగాణకు అనుకూలంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సంతకాలు స్వీకరించిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి?**
1) చిన్నారెడ్డి 2) జానా రెడ్డి
3) ఎంఎస్ఆర్ 4) చెన్నారెడ్డి

**83. కింది వాటిలో సరికానిది?**
ఎ. విద్యుత్ చార్జీల పెంపు వల్ల తెలంగాణ రైతుల ఉన్న గోచి ఊడిపోతుందని ప్రతిపక్ష నాయకుడైన వైఎస్సార్ సీఎంకు లేఖ రాశారు
బి. 1990 దశకంలో ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంతో చేనేత కార్మికుల ఆత్మహత్యలు తగ్గాయని కేసీఆర్ అభిప్రాయపడ్డారు
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ సరైనది, బి తప్పు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 35-1, | 36-3, | 37-2, | 38-2, |
| 39-3, | 40-1, | 41-1, | 42-3, |
| 43-2, | 44-4, | 45-1, | 46-1, |
| 47-4, | 48-2, | 49-4, | 50-3, |
| 51-4, | 52-1, | 53-3, | 54-2, |
| 55-2, | 56-3, | 57-3, | 58-4, |
| 59-2, | 60-2, | 61-3, | 62-1, |
| 63-1, | 64-1, | 65-3, | 66-1, |
| 67-2, | 68-2, | 69-3, | 70-1, |
| 71-1, | 72-2, | 73-2, | 74-3, |
| 75-4, | 76-3, | 77-2, | 78-2, |
| 79-1, | 80-1, | 81-3, | 82-1, |
| 83-3 | | | |

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్

